## ఉత్తమ తహసీల్దార్ కు సన్మానం.

**నడిగూడెం ,ఆగస్టు 18(ఆంధ్రప్రభ.) :** సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం తాసిల్దార్ బి సరిత ,జిల్లా ఉత్తమ అవార్డు తీసుకున్న సందర్భంగా నడిగూడెం మండల అభ్యుదయ రైతులు మొలుగూరి గోపి, తాళ్లూరు వెంకటేశ్వర్లు, మారిశెట్టి నరసింహారావు ,లు మండల తాసిల్దార్ సరిత కి సన్మానం చేయడం జరిగినది. వీరు మునుముందు ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని నడిగూడెం మండల గ్రామ ప్రజల తరపున ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఐలమ్మ మనవడు మనవరాలు

**మునగాల ఆగస్టు18 ఆంధ్రప్రభ) :** మునగాల మండల కేంద్రంలోని చెరువుగట్టు నందు మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి దేవాలయం లో మూడవరోజు సోమవారం శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ గర్భగుడిలో గ్రామ పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య పాల్గొన్నారు.

## శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు

**నడిగూడెం ,ఆగస్టు 18(ఆంధ్రప్రభ)** ః నడిగూడెం మండల కేంద్రంలో వర్షపు నీటికి గురైన కాలనీలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద గారు తెలిపారు. ఈ క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తినాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్న ఈ ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో బిపి,షుగర్ ఉన్నవారికి మరియు జలుబు ఉన్న వారికి మాత్రలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, పబ్లిక్ హెల్త్ నర్స్ కేజీయ, సూపర్వైజర్ విజయ, ఏఎన్ఎంలు సుజాత, రాధ ఆశాలు లక్ష్మీ సునీత శ్రీ లక్ష్మీ సైదమ్మ పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న న్యాయవాదులు.



**కోదాడ అర్బన్,ఆగస్టు 18 (ఆంధ్రప్రభ.).** ఇటీవల విది నిర్వహణ కు వెళ్ళుచుండ గా రోడ్డు యక్సిడెంట్ లో ప్రమాదాన్ని కి గురై చికిత్స పొందుచున్న అనంతగిరి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కందికొండ శ్రీనివాస్ ను పరామర్శించిన, హుజుర్నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాముల రాంరెడ్డి , సీనియర్ న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ , శ్రీనివాసుల రవికుమార్ , జీ కె , చెనగానీ యాదగిరి , సురేష్ నాయక్, అంజి , తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

**మోతె ఆగస్టు18(ఆంధ్రప్రభ):** సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే సిపిఎస్ రద్దు మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పి ఆర్ టి యు టి ఎస్ మహా ధర్నా పోస్టర్ ను తహశీల్దార్ వెంకన్న , పిఆర్టియు నాయకులు తో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి లక్కపాక ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోపగాని గిరి గౌడ్, సూపరిండెంట్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ సుజీత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ లురూప,ఉపేంద్ర,బాబు, హరిచరణ్, నాగయ్య,సుధాకర్, వంశీ, సర్వేర్ ఖాజా,ఉపాధ్యాయులు నవీన్,నాగయ్య ,నాగిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**చిలుకూరు ఆగస్టు 18 (ఆంధ్రప్రభ)** మండల కేంద్రం లోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం జై గౌడ ఉద్యోగ సంఘము ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైగౌడ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురగాని లింగయ్య గౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడు అన్నారు. ఆయన విగ్రహాలను ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతిష్టింపజేయాలని కోరారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సురగాని లింగయ్య గౌడ్

మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం నాయకులు కొండా శేషయ్య గౌడ్, వెంకయ్య గౌడ్, సైదులు గౌడ్, గోపి గౌడ్, అంజయ్య గౌడ్, వెంకటి గౌడ్, వీరబాబు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడెం, ఆగస్టు 18(ఆంధ్రప్రభ).** సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కల్లుగీత పనివారుల భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయ రామారావు పాల్గొని పుష్పాలు సమర్పించటం జరిగినది.

# అన్నదానం మహా పుణ్య కార్యం తహసీల్దార్,ఎంపీడీవో

**మునగాల ఆగస్టు18 ఆంధ్రప్రభ):** అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా పుణ్య కార్యం అని, పండుగలు ఉత్స వాలు జాతరల సందర్భంగా అలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు నందు మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల సందర్భంగా మునగాల గ్రామానికి చెందిన ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తొంగంటి వేలాద్రి హైమావతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరం ఎదుటివారి ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు.దేవాలయ ఉత్సవాల సందర్భంగా 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన తొగంటి వేలాద్రి హైమావతి దంపతులను మడేలేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, దేవాలయ విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు, తంగేళ్ల నాగేశ్వరరావు, ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తాసీల్దార్ చంద్రశేఖర్ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

# హాస్పిటల్ స్థల వివాదాన్ని పరిష్కారం చేయరా?

**కోదాడ అర్బన్: ఆగస్టు 18(ఆంధ్రప్రభ. )** కోదాడ ప్రభుత్వ హాస్పిటల్ కొరకు 1963 లో నాగుబండి పద్మయ్య తండ్రి చిన్న రామయ్య రిజిస్టర్ గిఫ్ట్ డీడ్ ద్వారా 2 యకరాలు ఇచ్చినారు. పద్మయ్య మనుమడు ప్రభుత్వ ఉద్యోగి ఎన్ వి రామారావు తనకు ఉన్న 23 గుంటల భూమిని ప్రభుత్వ హాస్పిటల్ అధికా రులు ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మా ణం చేశారని ఉన్నత న్యాయస్థానం నం దు 2003 లో కేసు వేయగా సర్వే చేసి ఎక్కువ ఉంటే ఇవ్వమని కలెక్టర్ ను ఆదేశిస్తూ ఆర్డర్ ఇచ్చినారు. సర్వే చేసినప్పుడు హాస్పిటల్ కాంపౌండ్ లోపల 1 ఎకరం 30 గుంటలు మాత్రమే ఉన్నదని, మూడు పక్కల రోడ్లను కొలిచే రెండు ఎకరాల కంటే 535 చదరపు గజములు ఎక్కువగా ఉన్నదని రిపోర్ట్ ఇవ్వగా ప్రొసీడింగ్ ద్వారా కలెక్టర్ ఎన్ వి రామారావు కు ఇచ్చినారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డి ఓ లేఖ ద్వారా హాస్పటల్ కాంపౌండ్ లోపల 1 ఎకరం 30 గుంటలు మాత్రమే ఉన్నదని హాస్పి టల్ కు 2 ఎకరాలకు 10 గుంటలు తక్కు వగా ఉన్నదని తెలిపినారు. డి సి హెచ్ ఎస్ , ప్రజా సంఘాల వారు కూడా ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా తెలిపారు.



## ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం.

**నార్కట్ పల్లి, ఆగస్టు 18( ఆంధ్రప్రభ).** ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం నార్కట్ పల్లి 3 వార్డులో నాయి బ్రాహ్మణ దేవాలయంలో, వేద మంత్రోత్సవాల మధ్య ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం, మంగళ వాయిద్యాల మధ్య, భక్తుల నామస్మరణతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, మాజీ ఎంపిటిసి రాధారావు విజయలక్ష్మి, నిర్వాహకులు ప్రజ్ఞపురం విజయ్ సింహ, ప్రజ్ఞాపురం వసంతకుమార్, జని గే ఐలయ్య, పళ్ళ శంకర్, తెలుసు రి సత్తమ్మ పాల్గొన్నారు.



ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

## గాంధీ విగ్రహధ్వంసం అప్రజాస్వామికం.

**కోదాడ ఆగస్టు 18 ( ఆంధ్ర ప్రభ) :** నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అప్రజాస్వామీకమని, అమానవీయమని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. సత్యం, ధర్మం, అహింస ఆయుధాలుగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు దాస్య శంఖలాల నుండి భారతమాత చెర విడిపించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. ఈ అమానవీయ ఘటనను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సంబంధిత అధికారులు దుండగులను తక్షణమే గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.




**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-08-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516293 | మేకల వీరాంజనేయులు |
| 2 | జూబ్లీహిల్స్ | 103942516381 | మేకల అనూష |
| 3 | జూబ్లీహిల్స్ | 103942516030 | సాహిత్ మనుసాని |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్